# పీడాకుల కథ

రచన: శ్రీ ఎం. మాధవరెడ్డి

మోహన్ రావ్ పెళ్ళానికి విడాకు లిచ్చాడన్న వార్త ఊరంతా అంటురోగంలా వ్యాపించిపోయింది. కొంత మంది ఈ వార్త మోసుకొచ్చిన వాడిని "నేం నమ్మం పోరా!" అంటూ రేచు కుక్కల్లా వెంటపడి తరిమారు.

ఇంకొంతమంది నమ్మినట్లు నటించి, కసురుకొని, కసురుకొని, వాడటు వెళ్ళగానే తక్కున నవ్వారు. మరి కొంతమంది హోరున సంతోషపడి చిచ్చుబుడ్లు కాల్చారు.

"ఇప్పటికైనా శ్రీలత కష్టాలు తప్పినయ్యహో!" అంటూ కేరింతలు కొట్టారు.

చాలామంది ఈ వార్తని నమ్మలేక ఓకోడి పుంజును మంచం దగ్గర కట్టేసుకొని తెల్లారు జామున అది కూయగానే లేచివెళ్ళి మోహన్ రావ్ నే అడిగారు. మోహన్ రావింకేమంటాడు కాదు, వాళ్ళలా అడుగుతారు. ఏది లోకం ఇలానే పడుతారని కోరిక.

మోహన్ రావు లావుగా ఉంటాడు. అతని ఇనప్పెట్టె కూడ బలిసి, బలిసి ఒకటల్లా రెండయినవి. రెండూ కలిసి మళ్ళీలా నెక్కటం మొదలు పెట్టినయి. అతనికి ఏడెకు పొలమున్న తండ్రి వుండేవాడు. అతని పేరు కిట్టారావు. కిట్టారావుకు డబ్బై ఏళ్ళొచ్చినా శుభ్రంగా తిని తిరుగు తుండేవాడు. రోజు అర్ధకిలో అవకాయ పచ్చడి వేసుకొనేవాడు. పూటకి నాలుగు కుండల త్రాటిచెట్టు కల్లు త్రాగేవాడు. పాతిక మొక్కజొన్న కండెలు అర్ధగంటలో అవులా నమిలేసేవాడు. ఇదంతా చూసి మోహన్ రావు భోరున కుక్కలా ఏడ్చేవాడు.

"ఈ ముసలి పీనుగు ఇంకెప్పుడు ఛస్తాడు దేవుడోయ్!" అని వెక్కి వెక్కి ఏడ్చేవాడు.

"పొలం, ఆస్తి నా చేతికెప్పుడొస్తదోయ్ రాముడోయ్!" అని జుట్టు పీక్కొనేవాడు. చివరకు వోడి గుండయాక ఓరోజు పాలేరు కలుపు తేనె తెచ్చాడు.

"మా నాన్నగారు పొలం దున్నుతూ, దున్నుతూ అర్జంటుగా పరమపదించేశారని, కవ్వుక కేక వేసి సంతోషంతో తండ్రిని తగలేశాడు మోహన్ రావు. అనవసర డబ్బు ఖర్చెందుకని దినవారాలు చేయకుండా ఓ బండెం లేని బ్రాహ్మడి చేతిలో పావలా పెట్టి మంత్రాలు చదివించాడు. అనవసరంగా తనని, పొలాన్ని మేస్తారను కొన్న కొంతమంది పాలేళ్లను మెడబట్టుకొని బయట గెంటేశాడు. గేదలిచ్చే పాలు ఓ చుక్క కూడా త్రాగకుండా నీళ్లు కలిపి అమ్మి పారేస్తుండేవాడు. తండ్రి చెప్పి ముందు పెట్టిచేసిన ఓ బీదింటి సంబంధాన్ని విస్తరం పారేసి, ఎక్కువ కట్నం ఎవరిస్తారా అని ఎదుర్చూడ సాగాడు.

గుడ్డి పిల్లయినా సరే, విధవయినా సరే, పిచ్చిదయినా సరే–అవిటిదయితే చాలు–కట్నం ఎక్కువిస్తే చేసుకుంటానని కనబడ్డ పెళ్ళిళ్ళ పేరయ్య అందరికీ చెప్పాడు. ఎవరైన పాతిక వేలిస్తామని చెప్పకుంటే ముప్పై వేలడిగేవాడు. సరేనని చెప్పకొంటే నలభై వేలడిగేవాడు. అతని ఆశ మాత్రం అందరికీ చీదరింపు కలిగేది. కొంత మందికి వాంతులు కూడ – అయినయి. ఎదురుచూడకుండగానే ఓ దూరపు సంబంధం నడిచొచ్చింది. వస్తూ-వస్తూ కూతురుంగారి ఓ ఫోటో కూడా తెచ్చాడా పెద్ద మనిషి. ఆ ఫోటోలోని చుక్క చక్కగా ఉంది.

"ఈ చుక్కని చేసుకుంటే యాభై వేలు కట్నం ఇస్తానన్నాడా పెద్ద మనిషి. అసలు కట్నం ఇవ్వక పోయినా చేసుకుంటా ననబోయి ఇంకా ఐదు వేలు ఎక్కువే కావాలన్నాడు."

"కిస్ అంతేనా! తీసుకోపో!" అన్నాడతను. వెంటనే లగ్నాలు పెట్టించేశారు. పెళ్ళికొచ్చినవారు శ్రీలతను చూసి జాలిపడ్డారు.

"వీడదృష్టం పెట్రోలు పడి తగల! ఎంత చాన్సు కొట్టాడు!" అనుకున్నారు.

---

పులలో సుడిగాలి వీచడం మొదలైంది. మొత్తం చీకట చోటు చేసుకున్నది.

రేపు ఉదయించే బాలభానుడి వెలుగులో అయిన తను ప్రాణాలను నిల్పుకొని బ్రతుకాలి ఈ చీకటి వెలుగుల ఆశావాదులని మనసులో అనుకొని సంకల్పించుకున్నాడు.

అంత పిసినారి కాబట్టి ఇలాంటి జ్యోతిష్యులాంటి చెప్పారా? అని ఇంటి కెళ్ళి కనుగొని తలకి అమృతాంజనం రాసుకున్నాడు.

మంగళ సూత్రం కట్టేముందు "కట్నమో!" అన్నాడు నత్తి నత్తిగా మోహన్ రావు.

"ఇస్తాం లేరా అల్లుడా! నమ్మకం లేదా?" అన్నాడు మామగారు.

"ఏ మాత్రం లేదన్నాడు" నత్తి మోహన్ రావు కట్టడం ఆపేసి.

"ఓరి నీ మొహం మట్టికొట్టుకుపోను, భలే తంత్రీ అల్లుడివి దొరికావే నాకు. ఒరేయ్ అమ్మగారి నడిగో చెక్కు బుక్కు పట్రా" అంటూ అరిచాడాయన. ఓ పాలేరు ఓ పెద్ద చెక్కు బుక్కు తెచ్చిచ్చాడు.

"చెక్కు మారుతుందో లేదో?" అన్నాడు మోహన్ రావు అనుమానంగా.


"నీ తస్సగొయ్యా! మారకపోవడం ఏమిట్రోయ్! రేపు బ్యాంక్ కెళ్ళి కనుక్కోరాదూ?" అన్నా డాయన. ఇక ఆలస్యం చేస్తే అంతా తనని పాతి పెట్టేయటానికి సిద్ధంగా ఉన్నట్లు గమనించి తాళి కట్టేశాడు మోహన్ రావు. ప్రొద్దున్నే లేచి బ్యాంక్ కి పరిగెత్తాడు చెక్ తీసుకొని.

"ఇంకో సారిలా పిచ్చి చెక్కులు తెచ్చావంటే పర్మనెంట్ గా శ్రీ కృష్ణ జన్మ స్థానంలో పడేస్తాం జాగ్రత్త" అన్నారు బ్యాంకువాళ్ళు.

మోహన్ రావు బోడిగుండుమీద చేతులేసుకొని, బావురుమని ఏడుస్తూ ఇంటికొచ్చాడు. రావడంతోనే శ్రీలతను చితకతన్నాడు. ఇంట్లోంచి పొమ్మని బయటక్గెంట బోయాడు. ఈ సంగతి విని ఊరివాళ్ళంతా రెండో సారి ఆ సంవత్సరంలో దీపావళి పండుగ చేసుకున్నారు. ఆ రోజునుంచి శ్రీలత దానికయిపోయింది. ఉన్నట్టుండి ఓ రోజు మోహన్ రావు భార్యను పడక గదిలోకి పిల్చి ఈ ఇల్లు నీదన్నాడు. ఆమె ఆశ్చర్యపోయింది.

"ఏది లేదో ఇవ్వాలని బుద్ధి పుట్టినట్లుంది.

Use Always . . .




REGD. NO. 300188

ARE THE BEST IN THE MARKET

ఏమిటేమిటో మాట్లాడుతున్నాడు" అనుకుంది, అక్కడితో ఆగక-

"ఈ ఆస్తిలో సగం నీకన్నాను." తప్పకుండా తాగినట్టే ఈ ప్రేలాపనకి కారణం అనుకొందామె.

"ఇవాళ్టి పిచ్చివాడ్నయి నిన్ను దూరం చేసుకొన్నా" నంటూ ఆమెను దగ్గరకు లాక్కొని ముద్దెట్టుకున్నాడు. ఎడమకు దొర్లాడు, కుడికి దొర్లాడు,

"అబ్బ! ఊర్కోండి!!" అన్న భార్య మాట కేకతో ఊహా లోకంలోకి వచ్చాడు మోహన్ రావు. ఆ రోజునుండి శ్రీలత దశ మారిపోయింది. మోహన్ రావు ఆమెను ఓ దేవతలా చూసుకో సాగాడు. ఈ విషయం విని ఊరివాళ్ళందరికీ పిచ్చెక్కిపోయింది. శ్రీలతలాంటి అందాల పిల్ల మోహన్ రావుకు భార్యగా ఉండటం చూసి రహస్యంగా పోలీసు పటేలుగా రచ్చాయి ప్రభాకర్ రావు బాధపడ్డాడు. అతని బాధను వాళ్ళ పాలేరు ద్వారా విని శ్రీలత నవ్వుకొంది. "అచ్చివాడా, తిరచ్చివాడా?" అంది పిల్లలకోసం తాపత్రయపడుతున్న శ్రీలత.

ఆ రోజు శ్రీలత చెవిలో ఆ అస్సల్సంగతి చెప్పాడు మోహన్ రావు.

"ల్యాండు సీలింగు యాక్టు వస్తోందిట. అదొస్తుందంటే మనూళ్ళో ఒక్క కొడుకైనా నేనే ముందు మట్టికొట్టుకు పోతాను. కనుక పెర్మనెంట్ ప్లాను

చేశాను. మనం విడాకులు తీసుకుందాం చట్ట రీత్యా. ఆస్తి తలో సగం పంచేసుకుందాం. నాటకం ఇలా నటించి తర్వాత కలిసిపోయినా ఇహ ఎవ్వడు మన నేం చెయ్యలేడు...ఏమంటావ్? అన్నాడు.

“ఏవీ అనను!” అంది శ్రీలత.

మోహన్ రావు శ్రీలతను ఫలాన రోజున విడాకు లిస్తున్నాడన్న వార్త పిడుగులా చొచ్చుకు పోయింది. ఫలాన రోజు రానే వచ్చింది విడాకులు తీసుకోవడం అయిపోయింది.

శ్రీలత సగం ఆస్తి రాయించుకొని పుట్టింటి కెళ్ళి పోయింది.

తండ్రి ఆశ్చర్యపోయేడు.

“ఉత్తరం ముక్కైనా...” అన బోయాడు.

“తరువాజెప్తా...ముందు ఈ గది ఎయిర్ కండిషన్ చేయించెయ్! వెధవ ఎండ ఎంత దంచేస్తోంది!” అంది

తండ్రి పిచ్చాసుపత్రి వైపు బయల్దేర బోతూంటే—

“నాది పిచ్చికాదు. మోహన్ రావు నేనూ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ వస్తోందిటగా...అందుకని ఈ నాటకం ఆడాలని సగం ఆస్తి నా పేర వ్రాసేశాడు. అన్నట్లు ఓ సారి మా ఊరెళ్ళి, అక్కడ పోలీసు పటేలుగా రబ్బాయిని వెంటనే పెళ్ళి బట్టలు కట్టించు కొని రమ్మను. ముహూర్తం తరువాత చూడొచ్చు!” అంది.

మోహన్ రావు రెండ్రోజుల తరువాత మామగారింటి కొచ్చేసరికి అప్పుడే సరిగా శ్రీలత, పోలీసు పటేలుగా రబ్బాయి రిజిష్టర్ మ్యారేజి చేసుకొని హనీ మూన్ కెళ్దామని అప్పుడే వచ్చి ఆగిన టాక్సీ బస్సెక్క బోతున్నారు.


“ఏమిటిదంతా?” అన్నాడు మోహన్ రావు ఏడవబోతూ.

“ఏడవకు! త్వరగా ఆశీర్వదించు. బస్సు కదులుతుంది. ఊటీ వెళ్తున్నాం...అక్కడున్నించి నీ కేమయిన కావాలా? వీలుంటే తీసుకొస్తాం”

“అమ్మో! అన్యాయం! నా ఆస్తి!” అంటూ క్రిందపడి దొర్లేడు మోహన్ రావు. పోలేరమ్మ ముందు బలికి సిద్ధంగా వున్న ముసలి-గొర్రెలా వెనకనూ, ముందునూ ఊగుతూ, ఊటూరునుండి ఊటీ వెళ్ళి పోతున్నది టాక్సీ బస్సు.

“వీడెవడో ఇంటి ముందు ఏడుస్తున్నాడ్రా! తీసు కెళ్ళి ఊటూరు కాలవలో పడెయ్యండి! వాడే కొట్టుకు పోతాడు” అన్నాడు అతని మామ.

“ఇంతా చేస్తే ల్యాండు సీలింగ్ యాక్ట్ రానేలేదు దేముడోయ్!” అంటూ ఏడ్చేడు మోహన్ రావు.



రవిరాజ్ కంబైన్స్ వారి “సంతానం-సౌభాగ్యం” చిత్రంలో సత్యనారాయణ, మొదలగువారు